
కౌటాల: జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ విశ్వనాథ్


జిల్లాకేంద్రంలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఆత్రం సక్కు


కెరమెరి: నివాళులర్పిస్తున్న నాయకులు

ఘనంగా జ్యోతిబా పూలే జయంతి

పెంచికల్‌పేట్: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 196వ జయంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి తహసీల్దార్ సరిత, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో గంగాసింగ్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడని కొనియాడారు.

కౌటాలలో..

కౌటాల: మహాత్మ జ్యోతిబాపూలే మాలి కులస్తుల ఆశాజ్యోతి అని మాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదే వసంత్ రావ్ అన్నారు. మంగళవారం మహాత్మ జ్యోతిబాపూలే 196 జయంతి పురస్కరించుకొని మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. వసంత్‌రావ్ మాట్లాడుతూ దేశంలోని అణగారిన వర్గాలకు జ్యోతిబాపూలే ఎంతో మేలు చేశారన్నారు. స్థానిక బుద్ధ విహార్ భవనంలో మహర్ సంఘం ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. మండలంలోని ముత్తంపేట, కన్నెపల్లి, నాగేపల్లి, గురుడుపేట, గుడ్లబోరి, తదితర గ్రామాల్లో వేడుకలను మాలి కులస్తులు జరుపుకున్నారు. ఎంపీపీ బసర్కార్ విశ్వనాథ్, ఉప సర్పంచ్ తిరుపతి, బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు రవీందర్‌గౌడ్, మాలి సంఘం మండలాధ్యక్షుడు నికాడే గంగారం, సర్పంచులు ఆదే శ్రీనివాస్, మోర్లె రమేశ్, నిహారిక, మెర్పల్లి సునంద, నాయకులు శ్రీనివాస్, అశోక్, చందు, బాపు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కెరమెరిలో..

కెరమెరి: మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సమీపంలో ఉన్న పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం జెండా ఆవిష్కరించారు. ఎంపీపీ పెందోర్ మోతిరాం, జెడ్పీటీసీ సెడ్మకి దుర్పతబాయి, మాలీ సంఘం అధ్యక్షుడు కావ్డే తుల్సిరాం మాట్లాడుతూ పూలేను ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలన్నారు. సర్పంచ్ బైనాబాయి, గ్రామ పటేల్ నాగు, నాయకులు రాథోడ్ ఉత్తం నాయక్, సెండే నారాయణ, తిరుపతి, సుభాష్, సుధాకర్, బాలాజీ, సురేశ్, దేవేందర్, పరమేశ్వర్ తదితరులు ఉన్నారు.

వాంకిడిలో..

వాంకిడి: ప్రతీ ఒక్కరు పూలే ఆశయ సాధనకు కృషి చేయాలని జెడ్పీటీసీ అజయ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంతో పాటు ఖమాన, ఖిరిడి, కోమటిగూడ, కనర్‌గాం, ఇందాని తదితర గ్రామాల్లో మంగళవారం మహాత్మ జ్యోతి బాపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమాల్లో మాలి సంఘం మండల అధ్యక్షుడు వడై బాబురావు, డివిజన్ ఇన్‌చార్జి గుర్నులె మెంగాజీ, నాయకులు గుర్నులె నారాయణ, సెండె రాజ్ కుమార్, వాసు, హన్మంతు, గంగారాం, కృష్ణ, దీపక్ ముండె, జైరాం తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ మండలంలో..

కాగజ్‌నగర్‌రూరల్: పూలే స్ఫూర్తితో యువత ఉద్యమించాలని బీజేపీ నాయకులు పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. మహాత్మా జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. జ్యోతిబాపూలే గొప్ప సంఘ సంస్కర్త అని, సామాజిక సమన్యాయం కోసం పాటుపడిన ధీశాలని కొనియాడారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొంగ సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు ముత్తు అశోక్, జిల్లా నాయకులు పిర్సింగుల తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శులు జాడి దీపక్, డోంగ్రి కార్తీక్, సంతోశ్ ఠాకూర్, రమేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో..

జ్యోతిరావుబా పూలే జయంతి సందర్భంగా పద్మశాలి సేవా సంఘం నాయకులు మంగళవారం మండలంలోని కోసినిలో పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు అని కొనియాడారు. సంఘం అధ్యక్షుడు దాసరి వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి కొంగ సంపత్‌కుమార్, గౌరవ అధ్యక్షుడు గడదాసు నారాయణ, బూర సమ్మయ్య, ఉపాధ్యక్షులు పుట్ట దత్తాద్రి, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో..

మండలంలోని కోసిని గ్రామశివారులోని పూలే దంపతుల విగ్రహాలకు మంగళవారం విశ్రాంత ఉద్యోగులు, సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు జయదేవ్, శివప్రసాద్, రాజయ్య, నర్సయ్య, వెంకట్, ప్రకాశ్, గ్రామసర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో..

పూలే జయంతి పురస్కరించుకుని మంగళవారం పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో మండలంలోని కోసిని గ్రామశివారులోని పూలే దంపతుల విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి పత్తిపాక శ్రావణ్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పర్శ చంద్రశేఖర్, గణపురం సంపత్, రమణ, తదితరులు పాల్గొన్నారు.

బారెగూడలో..

మండలంలోని బారెగూడలో జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా జ్యోతిబాపులే విగ్రహాలను ఆవిష్కరించారు. మాలి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెండుగురె శ్యాంరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

రెబ్బెనలో..

రెబ్బెన: మండలంలోని గోలేటిలో మంగళవారం సామాజిక తత్వవేత్త మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మాజీ జెడ్పీటీసీ బాబురావు మాట్లాడుతూ మాలి వర్గానికి చెందిన కుటుంబంలో జన్మించిన జ్యోతిబాపూలే అణచివేతకు గురవుతున్న కులాల పక్షాన నిలిచి అనేక పోరాటాలు సాగించారన్నారు. ప్రతీ ఒక్కరు పూలే ఆశయ సాధన కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సురేందర్‌రాజు, సీపీఐ మండల కార్యదర్శి దుర్గం రవీందర్, నాయకులు రవి, ఉపాధ్యాయులు మనోహర్, జ్ఞానేశ్వర్, వెంకటేశం, లక్ష్మినారాయణ, తిరుపతి, శ్రీధర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

బెజ్జూర్‌లో..

బెజ్జూర్: మండల కేంద్రంలో మంగళవారం జ్యోతిబాపూలే జయంతిని మాలి సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిబాపూలే, సావిత్రి బాయి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదే వసంత్‌రావ్ మాట్లాడారు. మాలీలను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు హనుమంతు, రామకృష్ణ, మెంగజీ, అశోక్, సురేష్, బాబురావు, భీమన్న, వెంకటి, తదితరులు పాల్గొన్నారు.


కాగజ్‌నగర్‌రూరల్: నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు


కాగజ్‌నగర్‌రూరల్: కోసినిలో..


వాంకిడి: నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ అజయ్


బెజ్జూర్: మాట్లాడుతున్న మాలి సంఘం నాయకులు


గోలేటిలో నివాళులర్పిస్తున్న నాయకులు

క్లుప్తంగా

నేడు వారసంత వేలం

పెంచికల్‌పేట్: మండలంలోని ఎల్కపల్లి వారసంతకు గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం ఉదయం 10.30 గంటలకు వేలం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ ఘనపురం కావ్య, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. వేలానికి హాజరయ్యే వారు రూ.5వేలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

ఆసిఫాబాద్‌రూరల్: మండలంలోని బూర్గుడ జీపీలో గల బీసీ కాలనీలో మంగళవారం జెడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావు సీసీరోడ్డుకు భూమిపూజ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం అన్ని గ్రామాల్లో సీసీరోడ్లు నిర్మిస్తుందన్నారు. ఎంపీపీ నిధుల నుంచి రూ.4లక్షలు రోడ్డుతోపాటు జెడ్పీ నిధుల నుంచి డ్రెయినేజీ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎంపీపీ మల్లికార్జున్, సర్పంచ్ మాధవి, ఎంపీటీసీ రమేష్, ఉప సర్పంచ్ కుమార్, గోపాల్, భీమేష్, నాయకులు బాలకిషన్, తదితరులు ఉన్నారు.

వంద రోజులు పని చేసేలా చూడాలి


మాట్లాడుతున్న ఏపీవో

కెరమెరి: ఎనిమిది గంటలపాటు ఉపాధి కూలీలు పని చేయాలని ఈజీఎస్ ఏపీవో మల్లయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధిహామీ టీఏ, ఎఫ్ఏ, గ్రామ కార్యదర్శులకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జాబ్‌కార్డు కలిగిన ప్రతీ కూలీ వంద రోజులు పని చేసేలా అవగాహన కల్పించాలన్నారు. ఎండలు మండుతున్న నేపథ్యంలో వడదెబ్బ తగలకుండా సూచనలు చేయాలని పేర్కొన్నారు. పల్లెప్రకృతి వనాల్లో, నర్సరీల్లో, రోడ్డుకు ఇరువైపులా ఉన్న మొక్కలు నిర్జీవం కాకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఈసీ ఐక్యానాయక్ తదితరులు ఉన్నారు.

'ఇంటింటికీ బీజేపీ' విజయవంతం చేయాలి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

తిర్యాణి: పల్లెపల్లెకు ఓబీసీ –ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోలెం వెంకటేశ్, మండల అధ్యక్షుడు పులి వెంకటేశ్, నియోజకవర్గ కోకన్వీనర్ సార రమేశ్ గౌడ్, నాయకులు భాస్కర్, గాయంగి తిరుపతి తదితరులు ఉన్నారు.

'టీ సేవ్' విజయవంతం చేయాలి


కాగజ్‌నగర్‌రూరల్: లోగో ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌టీపీ నాయకులు

ఆసిఫాబాద్/ కాగజ్‌నగర్‌రూరల్: నిరుద్యోగులు, విద్యార్థుల కోసం వైఎస్సార్‌టీపీ అధినేత్రి వైఎస్ షర్మిళ ఏర్పాటు చేసిన తెలంగాణ స్టూడెంట్స్ ఆక్షన్ ఫర్ వెకెన్సీస్ అండ్ ఎంప్లాయీమెంట్ (టీ -సేవ్) కార్యాచరణను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఆసిఫాబాద్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ గోవింద్ నాయక్ బుక్యా, సిర్పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పెద్దపల్లి కిషన్‌రావు వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. ఈ సందర్భంగా టీ సేవ్ లోగోను మంగళవారం కాగజ్‌నగర్‌లో వైఎస్సార్‌టీపీ నాయకులు ఆవిష్కరించారు.

తహసీల్దార్ కార్యాలయంలో పాము

కాగజ్‌నగర్‌రూరల్: కాగజ్‌నగర్ తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం పాము కలకలం రేపింది. ఉదయం విధులకు హాజరైన ఉద్యోగులకు కార్యాలయంలో పాము కనిపించడంతో భయాందోళనలకు గురయ్యారు. పాములు పట్టే సాయికి సమాచారం అందించడంతో ఆయన దాన్ని పట్టుకుని అటవీ ప్రాంతంలో వదిలిపెట్టారు.

'ధరణి' దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

- కలెక్టర్ హేమంత్ బోర్కడే


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ఆసిఫాబాద్: ధరణిలో వచ్చిన దరఖాస్తులను త్వరతగతిన పరిష్కరించాలని కలెక్టర్ హేమంత్ బోర్కడే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రాజేశం, జిల్లాలోని తహసీల్దార్లు, డీటీలు, సర్వేయర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలో 33 మాడ్యూల్స్ ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని, కోర్టు కేసులకు సంబంధించి రికార్డులను పరిశీలించి నివేదికలు సమర్పించాలన్నారు. ఓటరు జాబితాలో తప్పులు లేకుండా చూడాలని పేర్కొన్నారు. ఓటరు నమోదు, సవరణల కోసం వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. సమావేశంలో డీఆర్వో రాజేశ్వర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయండి


సభా స్థలం పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆత్రం సక్కు, నాయకులు

- ఎమ్మెల్యే ఆత్రం సక్కు
- సభాస్థలం పరిశీలన

తిర్యాణి: ఈనెల 13న మండల కేంద్రంలో నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి కార్యకర్తలు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఆత్రం సక్కు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించే స్థలాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం పార్టీ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనానికి వచ్చే కార్యకర్తలకు ఎలాంటి లోటు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించారు.

కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు హన్మండ్ల జగదీశ్, ఎంపీపీ మర్సుకోల శ్రీదేవి, జెడ్పీటీసీ ఆత్రం చంద్రశేఖర్, పీఏసీఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు మడావి గుణవంత్‌రావు, ఎంపీటీసీ బుర్ర రాజ్యలక్ష్మి, నాయకులు తాళ్ల శ్రీనివాస్, శంకర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

తాగునీటి సమస్యలు లేకుండా చూడాలి


మాట్లాడుతున్న జెడ్పీ వైస్‌చైర్మన్ కృష్ణారావు

కాగజ్‌నగర్‌రూరల్: తాగునీటి సమస్యలు ఎదురు కాకుండా చూడాలని జెడ్పీ వైస్‌చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. వేసవిలో గ్రామాల్లో మంచినీటి ఎద్దడి నివారణ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కోయవాగు, కోసిని, వల్లకొండ, భట్‌పల్లి గ్రామాల్లో విద్యుత్ తీగలు కిందికి వేలాడి ఉంటున్నాయని, సరిచేయాలని ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని సభ్యులు సభా దృష్టికి తీసుకొచ్చారు. వల్లకొండ, నాగంపేట గ్రామాల్లో పూర్తిస్థాయిలో పైపులైన్‌ల నిర్మాణాలు చేపట్టి పూర్తిస్థాయిలో మంచినీటి సరఫరా జరిగేలా చూడాలని కోరారు. రైతుబీమా డబ్బులు ఆలస్యంగా వస్తున్నాయని, త్వరితగతిన వచ్చే విధంగా చూడాలని కోసిని సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ సభా దృష్టికి తీసుకొచ్చారు. కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు త్వరగా డబ్బులు అందేలా రెవెన్యూ అధికారులు ప్రక్రియ పూర్తి చేయాలని ఈజ్‌గాం ఎంపీటీసీ కుమార్ కోరారు. సీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన డయాలసిస్ కేంద్రంలో సిబ్బంది కొరత ఉందని, పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించాలని కోరుతూ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సమావేశంలో ఎంపీపీ చీపురుశెట్టి శంకర్, ఇన్‌చార్జి ఎంపీడీవో గౌరీశంకర్, జిల్లా ప రిషత్ కోఆప్షన్ సభ్యులు సిద్ధిక్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సిద్ధిక్, ఏవో రామకృష్ణ, ఏపీఎం ముక్తేశ్వర్, ఏపీవో సోహెబ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి, ఎంఆర్ఐ ఖాలిక్, ఏఈ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన 'పది' పరీక్షలు


కౌటాల: పరీక్ష అనంతరం బయటకు వస్తున్న విద్యార్థులు

పెంచికల్‌పేట్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్ష కేంద్రంలో నిర్వహిస్తున్న పదవ తరగతి వార్షిక పరీక్షలు మంగళవారం ప్రశాంతంగా ముగిశాయి. 172 మంది విద్యార్థులకు గాను 168 పరీక్షలకు హాజరైనట్లు సీఎస్ గోపాల్ తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద పెంచికల్‌పేట్ ఎస్సై ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

దహెగాంలో..

దహెగాం: ఈనెల 3న ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు మంగళవారం ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో 7 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉండగా 262 మంది విద్యార్థులు ఉన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కేజీబీవీల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు.

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎంఈవో బిక్షపతి, ఎస్సై సనత్‌కుమార్‌లు అన్నారు. మంగళవారం పదో తరగతి పరీక్ష రాసిన విద్యార్థులకు పుప్పాల మల్లక్క ట్రస్టు ఆధ్వర్యంలో పండ్లు, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు వ్యవస్థాపకుడు పుప్పాల శ్రీనివాస్‌ను అభినందించారు. ప్రధానోపాధ్యాయురాలు విజయ నిర్మల, సభ్యులు లక్ష్మినారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

చింతలమానెపల్లిలో..

చింతలమానెపల్లి: మండల కేంద్రంలో 10వ తరగతి పరీక్షలు మంగళవారం ప్రశాంతంగా ముగిశాయి. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో చివరిరోజు మొత్తం 93మందికి గాను వందశాతం హాజరయ్యారని, కేజీబీవీ పాఠశాలలో 139 మంది విద్యార్థులకు 138 మంది హాజరైనట్లు అధికారులు తెలిపారు. ఎస్సై విజయ్‌కుమార్, ఏఎస్సై యాదవ్ ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించారు. పరీక్షలు ముగియడంతో హాస్టల్‌లో ఉన్న విద్యార్థులు ఇళ్ల బాటపట్టారు.


కెరమెరి: బయటకు వస్తున్న విద్యార్థులు


దహెగాం: పండ్లు పంపిణీ చేస్తున్న ఎస్సై

కౌటాలలో..

కౌటాల: మండల కేంద్రంలో 10వ తరగతి పరీక్షలు మంగళవారం ప్రశాంతంగా ముగిశాయి. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో చివరి రోజు మొత్తం 210 మంది విద్యార్థులకు ఇద్దరు పరీక్షకు గైర్హాజరయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో మొత్తం 122 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు సీఎస్ జయంతి, జయరాజు తెలిపారు. సీఐ సాదిక్‌పాషా, ఎస్సై ప్రవీణ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

కెరమెరిలో..

కెరమెరి: మండలంలోని కెరమెరి, మోడి కేంద్రాల్లో ఈనెల 3 నుంచి ప్రారంభమైన పదో తరగతి వార్షిక పరీక్షలు మంగళవారం ముగిశాయి. ఆయా కేంద్రాల్లో మొత్తం 340 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. వంద శాతం మంది పరీక్షలకు హాజరైనట్లు సీఎస్ ఆడే ప్రకాశ్, ప్రేంసింగ్ తెలిపారు.

ప్లాస్టిక్ నిషేధంపై విద్యార్థులకు అవగాహన

కాగజ్‌నగర్‌రూరల్: ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణంలో జరిగే మార్పులు, జరిగే అనర్థాలపై మంగళవారం ఎస్పీఎం ట్రైనింగ్ సెంటర్‌హాల్‌లో స్పర్శ ఫౌండేషన్, సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంటల్ ఎడ్యూకేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్పీఎం మిల్లు జనరల్ మేనేజర్ ఎంఎస్ గిరి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం ఎన్నో అనారోగ్యాలకు దారి తీస్తుందన్నారు. ప్లాస్టిక్ మహమ్మారి నివారణకు అందరూ తప్పకుండా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్పీఎం చీఫ్ మేనేజర్ రమేశ్‌రావు, తుమ్మ రమేశ్, సీఈఈ ప్రాజెక్టు ఆఫీసర్ విద్యభూషణ్, వినల్, సుధీర్, అశోక్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్పీఎం అధికారులు

మైనార్టీ గురుకులంలో ఇఫ్తార్ విందు


సిబ్బందికి బట్టలు అందజేస్తున్న ప్రిన్సిపాల్

కాగజ్‌నగర్‌రూరల్: మండలంలోని బలగల గ్రామశివారులో గల మైనార్టీ బాలుర గురుకులం- 2లో ప్రిన్సిపాల్ జబ్బార్ ఆధ్వర్యంలో మంగళవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేసే సిబ్బందికి కొత్త బట్టలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బాలుర 1 మైనార్టీ గురుకులం ప్రిన్సిపాల్ షుజాద్ అలీ, బాలుర 2 వార్డెన్ ఇక్బాల్, టెమ్రిస్ ఆర్ఎల్‌సీ శ్రీధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.